RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 179 గురువారం ఏప్రిల్ 24 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# అమెరికాలో రాహుల్ గాంధీతో ఉత్తమన్న సైన్యం




**-అమెరికాలో బోస్టన్ నగరంలో రాహుల్ గాంధీతో చలసాని రాజీవ్**
**-అమెరికాలో ఏఐసీసీ అగ్ర నాయకులు లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం లభించింది**
**-ఉత్తమన్న యువసేన తరపున పలు రకాల సామాజిక సేవలు**
**-రాహుల్ గాంధీ ఉత్తమ కుమార్ రెడ్డి పై స్పందన ఒక నిస్వార్ధ ప్రజా సేవకుడు మంచి రాజనీతిజ్ఞత కలిగిన మేధావి ఉత్తమ**
**-ఉత్తమన్న యువసేన రథసారథి చలసాని రాజీవ్ అమెరికాలో ఉత్తంకుమార్ రెడ్డి పై, నియోజకవర్గాల అభివృద్ధిపై స్పీచ్**
**-రాహుల్ గాంధీ ప్రశంసించారు మా నాన్న రాజీవ్ పేరు పెట్టుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం**
**-ఉత్తమ కుమార్ రెడ్డి చేసిన కృషి తీసుకున్న చోర వల్లనే ఇదంతా సాధ్యమైందని చలసాని రాజీవ్ అన్నారు**

మనప్రజాప్రతినిధి//తెలంగాణ:తెలంగాణ రాష్ట్ర ప్రజలు సన్నబియ్యంతో అన్నం తింటూ సంతోషంగా ఉన్నారని, ఈ ఏడాది విషయములో రాష్ట్ర పౌరసపరాలు, నీటిపారుదల శాఖ మంత్రి హుజూర్ నగర్ శాసనసభ్యులు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చేసిన కృషి, తీసుకున్న చొరవ వల్లనే ఇదంతా సాధ్యమైందని ఉత్తమ్ అన్న యువసేన రథసారథి చలసాని రాజీవ్ చెప్పారు అమెరికాలోని బోస్టన్ నగరంలో మంగళవారం ఏఐసీసీ ఆగ్ర నాయకులు లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీ ఘన స్వాగతం లభించింది తదనంతరం జరిగిన సమావేశంలో కలిసి పలు విషయాలను రాజీవ్ వివరించారు. ఒక నిస్వార్ధ నాయకుడిగా రాష్ట్ర అభివృద్ధి సాధించాలని తపనతో ఉత్తమ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని రాజీవ్ రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువచ్చారు ఉత్తమ యువసేన తరుపున తాము పలు రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆపదలో ఉన్నవారిని పేదలను ఆదుకుంటూ సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆరోగ్యం కోసం పలు రకాలుగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ తరపున ఏ కార్యక్రమానికి పిలుపు వచ్చిన తాము స్పందిస్తున్నామని చేసిన అభివృద్ధిపై చేసిన కార్యక్రమాలపై ఫోటోలు వీడియోలతో రాహుల్ గాంధీ కి వివరించడంతో అభినందించారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రతిస్పందిస్తూ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఒక నిస్వార్ధ ప్రజా సేవకుడని మంచి రాజానీతిజ్ఞత కలిగిన మేధావి అని రాహుల్ గాంధీ ప్రశంచించారు ఉత్తంకుమార్ రెడ్డి అభివృద్ధిని కోరుకునే వ్యక్తి అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మంచి స్నేహితుడని రాహుల్ గాంధీ చెప్పారు రాహుల్ గాంధీ అమెరికా వచ్చిన ప్రతి సందర్భంలోనూ ఉత్తమన్న యువసేన రథసారధి చలసాని రాజీవ్, ఆయన మిత్రులు స్పందిస్తూ పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశంచించారు అంతేకాకుండా తన నాన్న పేరు అయిన రాజీవ్ పేరుని పెట్టుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని , కాంగ్రెస్ పార్టీ తరపున మరిన్ని ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టాలని రాహుల్ గాంధీ ఉత్తమన్న యువసేన రథసారథి చలసాని రాజీవ్ ను అభినందించి ఆశీస్సులు అందజేశారు